
# పాములే నిచ్చెనలు!

వసుంధర



"గుడికి వెడదాం వస్తారా?" అనడిగాను చంద్రాన్ని.

"రాను" అన్నాడు చంద్రం కచ్చితంగా.

"వేరే ఏదేనా పని ఉందా?" అన్నాను మళ్ళీ.

"రాజారావుగారూ! మీరు గుడికి తప్ప ఎక్కడికి రమ్మన్నా వస్తాను, ఎందుకని అడక్కండి! నేను నీతినీ, నిజాయితీనీ నమ్ముతున్నవాణ్ణి."

"అంటే?"

"నీతినీ, నిజాయితీని నమ్మడానికి మించిన దైవ పూజ ఉందని ఏ మనిషి అనుకోవడం ప్రారంభిస్తాడో ఆ క్షణంనుంచీ అతడిలో పతనం ప్రారంభమయిందని నా అభిప్రాయం" అన్నాడు చంద్రం.

నే నతడితో వాదించలేదు. నేను అతడి గురించి అప్పటికే చాలా విని ఉన్నాను.

ట్రాన్స్‌ఫర్ మీద నే నా వూరు వచ్చి నెలరోజులయింది. ఇంటికోసం చూస్తున్నాను. చంద్రం నా సహోద్యోగి. అతడి భార్య పురిటికి పుట్టింటికి వెళ్ళిందిట. ఇల్లు దొరికేదాకా తనింట్లో ఉండమని అతడు బలవంతపెట్టాడు. నేను అతడింట్లో మకాం పెట్టాను. మొదట్లో నా అదృష్టాన్ని నేనే అభినందించుకున్నాను. కానీ నాది అదృష్టం కాదని తెలియడానికి ఎంతోకాలం పట్టలేదు.

చంద్రానికి పై అధికారులతో పడదు. ఆ ఆఫీసులో అతడి కందరూ శత్రువులే!

ఆఫీసులో నలభై మంది సామాన్యోద్యోగులున్నారు వారిలో చంద్రం ఒకడు. నే నొకడిని. మా అందరికీ పైన ఆరుగురు అధికారులున్నారు. వారిపైన ఇద్దరు. ఆ పైన ఒక్కడు. మొత్తం తొమ్మండుగురు అధికార్లలోనూ ఏ ఒక్కడితోనూ చంద్రానికి పడలేదు. ఆ కారణంగా ముప్పై తొమ్మిదిమంది సహోద్యోగులతడికి శత్రువు లయ్యారు. వారిలో ఒకడికి ట్రాన్స్‌ఫర్ కాగా నే నిక్కడకు వచ్చాను. రాగానే చంద్రం నాకు స్నేహితుడయ్యాడు. కానీ కొద్ది రోజుల్లోనే అతడి గురించి నాకు తెలిసింది.

"నువ్వు చంద్రం ఇంట్లో ఉంటున్నట్లు తెలిసినా అతడితో స్నేహంగా ఉన్నా అధికారులు నిన్ను బ్రతక నివ్వరు జాగ్రత్త" అని కొందరు సహోద్యోగులు నన్ను హెచ్చరించారు.

నేను భయపడలేదు. అధికారులను మంచి చేసుకునే పద్ధతి నాకు తెలుసును. అందుకే ఈ వూరికి ట్రాన్స్‌ఫర్ మీద రాగలిగాను. నా జాగ్రత్తలో నేనుంటూనే చంద్రంతో స్నేహాన్ని కొనసాగిస్తున్నాను.

నేను చంద్రంతో కలిసి ఉంటున్నానన్న వార్త అధికారులకు అందింది. వారు నన్ను త్వరగానే హెచ్చరించారు. నేను ఇల్లు దొరకని నా అసహాయతను వారికి చెప్పుకున్నాను. చంద్రం గురించి హెచ్చరించినందుకు ధన్యవాదాలు చెప్పుకున్నాను. నా జాగ్రత్తలో నే నుంటానని వారికి మాట ఇచ్చాను.

అప్పుడు ఒక అధికారి అసలు విషయం నా వద్ద ఎత్తాడు. ఏమంటే చంద్రం ఆలోచనల్లో మార్పు తీసుకు రావడానికి ప్రయత్నించమని ఆయన నన్ను కోరాడు. అలాగే అన్నాను. కొన్ని ప్రయత్నాలు కూడా చేశాను.

వాటిలో ఒకటి అతడికి దైవభక్తి కలిగించడం!

"నీతినీ, నిజాయితీనీ నమ్మడానికి మించిన దైవ పూజ ఉందని ఏ మనిషి అనుకోవడం ప్రారంభిస్తాడో, ఆ క్షణంనుంచీ అతడిలో పతనం ప్రారంభమయిందని నా అభిప్రాయం" అని జవాబిచ్చిన చంద్రం నా ప్రయత్నా లన్నింటికీ ఫుల్‌స్టాప్ పెట్టాడు.

అప్పట్నించి అతడి జోలికి వెళ్ళగూడ దనుకున్నాను. ఎందుకంటే అన్నింటికీ మించి దైవ పూజనే నమ్ముతాను నేను. చంద్రం దృష్టిలో నే నెప్పుడో పతనమై పోయాను. నా గురించి తెలిసీ నన్నంత మాటన్న చంద్రం చేత ఇంకా ఏమేం మాటలు పడవలసి వస్తుందోనన్న భయం నాలో కలిగింది.

నా భయం నన్ను చంద్రం గురించి మరింత ఆలోచించేలా చేసింది. చంద్రంలోని విశేషమేమిటి?

అందరూ అతిడంటే ఎందుకు భయపడతారు? అతడి నీతీ, నిజాయితీలు అంత గొప్పవా?

ఇక్కడ మా సంస్థ గురించి చెప్పాలి.

ప్రభుత్వం ప్రజల సదుపాయార్థం ఎన్నో ప్రణాళికలు వేస్తున్నది. ఎన్నో అభివృద్ధి కార్య క్రమాలను తలపెడుతున్నది. ఈ అభివృద్ధి కార్య క్రమాల ఆచరణ ఏ విధంగా ఉంటున్నదీ పరిశీలించ డానికీ, ఆచరణలో అవినీతిని అణచి, అసమర్థతను తొలగించి, సక్రమమార్గాలను సూచించే అధికారం మా సంస్థ కున్నది.

నీతినీ, నిజాయితీని నమ్ముకున్న చంద్రానికి ఈ సంస్థలో ఉద్యోగం దొరికింది. అతడికి చేతినిండాపని.

కానీ మా సంస్థ చంద్రం కోరిన విధంగా పని చేయడం లేదు.

మేము బ్లాక్ మెయిలర్స్ వంటి వారం. మేము కనుగొన్న విశేషాలు బహిర్గతం చేయకుండా ఉండడం కోసం అవినీతి పరులనుంచి డబ్బు వసూలుచేస్తాం. మాలో మేము పంచుకుంటాం. ఇది తప్పుగా మేము భావించడం లేదు.

ఇప్పుడు పదవుల్లో ఉన్న కొందరు రాజకీయ వాయుసుల తప్పులను బహిర్గతం చేయకుండా వాటిని వారివి తమ గుప్పెట్లో ఉంచుకునేందుకు మాత్రమే అధికార పక్షాలు వాడుకుంటున్నాయి. ఆ అధికార పక్షాలే కదా మాకూ ఉద్యోగా లిచ్చాయి. అందువల్ల మేమూ వారి అడుగుజాడల్లోనే నడు స్తున్నాము. పోనీ ఇందువల్ల ప్రజలకు అన్యాయం జరిగిపోతోందా అంటే వారే కదా — ఏ పక్షానికైనా అధికారిన్నిస్తున్నది!

చంద్రానికి ఈ తర్కం నచ్చదు. సంస్థ తెలుసు కున్న నిజాలు ప్రజలకు తెలియాలంటాడు.

ఈ ఒక్క కారణంగా చంద్రం ఉద్యోగం ఊడి పోవచ్చు. కానీ, అతడికీ తెలిసినవా రున్నారు. అతడికీ పలుకుబడి ఉన్నది. ఒక మంత్రి, ఒక ఎమ్మెల్యే అతడికి దగ్గర బంధువులు. వారి కారణంగానే అతడి కీ ఉద్యోగం వచ్చింది. తన ఆశయాలకు అనుగుణంగా జీవించడం కోసం అతడు కావాలని ఈ ఉద్యోగాన్నే ఎన్నుకున్నాడు.

వూళ్లో వో వ్యాపారస్థుడుంటాడు. ఇన్‌కంటాక్సు అధికారి ఉంటాడు. వ్యాపారస్థుడు ఏడాది కో మేడ కడుతుంటాడు. ఇన్‌కంటాక్సు అధికారి అతడి వ్యాపారం నష్టంలో నడుస్తున్నదని తన రిపోర్టులో రాస్తాడు. ఫలితంగా అతడూ వో మేడ కట్టగలుగు తాడు.

చంద్రం ఈ విషయమంతా యథాతథంగా ఆరా తీస్తాడు. ఇందులో రహస్యమేమీ ఉండదు. అందరికీ తెలిసేలాగే ఇటువంటివి జరుగుతుంటాయి. అయినా ఎవరూ పట్టించుకోరు. చంద్రం పట్టించు కుంటాడు.

చంద్రానికి చేతినిండా పని! అతడు తయారుచేసిన వివరాలు అధికారులదాకా వెడతాయి.

వ్యాపారస్థుడు, ఇన్‌కమ్‌టాక్సు అధికారి —ఇద్దరూ పవర్‌ఫుల్ మనుషులు. పులుల్లాంటివాళ్ళు మా సంస్థలో పిల్లుల్లా ప్రవర్తిస్తారు. పెంపుడు పిల్లిలా చెప్పిన మాట వింటారు. మా కోసం ఏమైనా చేస్తారు. ఆర్థికంగా, మానసికంగా మాకు సంతోషం కలిగిస్తారు.

మేము బెదిరిస్తే మాత్రం—వారికి ఏ దారీ కనపడకపోతే— పులులుగా మారిపోతారు.

ఒక పిల్లిని నాలుగు గోడల మధ్య బంధించి ఎదిరించ బోతే అది ప్రాణాంకు తెగిస్తుంది.

వీళ్ళు పిల్లులు కారు. పులులు!

అందుకే మా హద్దుల్లో మేముంటాము. వారి హద్దుల్లో వాళ్ళుంటారు. కానీ, చంద్రం అలా ఒప్పుకోడు. నీతీ, నిజాయితీనీ నమ్ముకున్న వాడు ఎవరికీ భయపడ నవసరం లేదంటాడు.

అత డలా గనడం సహజం. అతడికి అయిన వారి అండ ఉన్నది. అటువంటి రక్షణ లేని మా బోంట్లు పులి—పిల్లి ఆట ఆడక తప్పదు.

చంద్రం వ్యక్తిత్వం న న్నాకర్షించింది. అతడితో స్నేహం పట్టిన నెల రోజుల్లో నేను గుడికి వెళ్ళడం మానేశాను. గుడికి వెళ్ళడంలో స్వార్థమున్నదని నేను గ్రహించాను. అయితే దేవుణ్ణి నమ్మడం మాత్రం మానలేదు.

చంద్రం సాయంతోనే నా కో ఇల్లు దొరికింది. చంద్రం నుంచి విడిపోతూ అతడి నో ప్రశ్న వేశాను.

"మీకు అయినవారి అండ ఉన్నది. అది ఉపయో గించుకుని జీవితంలో మీ రింకా పైకి పోవచ్చును. అధికారులు మీ సహకారా న్నాశిస్తున్నారు. మీ రెందుకిలా నీతీ, నిజాయితీ అంటూ కోరి కష్టాలు తెచ్చుకుంటారు?"

చంద్రం చాలా సింపుల్‌గా బదు లిచ్చాడు. అతడి జవాబు నేను సిగ్గుపడేలా చేసింది.

"మా బోంట్లవల్ల ప్రజల కెలాగూ ఉపకారం జరగదు. అయినవారి అండ ఉండి, ఆ రక్షణలో పై అధికారుల భయంలేని నా బోంట్లైనా ప్రజల గురించి ఆలోచించాలి కదా!"

ఇలా ఆలోచించే వారెంతమంది? తమ వారు పదవిలో ఉంటే అది ఉపయోగించుకుని తమ తప్పులు కప్పిపుచ్చుకోవాలనీ, ప్రత్యర్థుల తప్పులు బయట పెట్టాలనీ ఆలోచించే వారే కానీ, ప్రజాసేవ చేయా లనుకునే దెంతమంది?

అసలు పదవి అన్నది స్వార్థానికి కాక ప్రజాసేవ కోసం ఉద్దేశించ బడిందని త్రికరణశుద్ధిగా భావి స్తున్న వారెందరు పదవుల్లో ఉన్నా రిప్పుడు?

ఇల్లు మారాక నేను చంద్రానికి కాస్త దూరంగానే ఉన్నాను. అనుకోకుండా ఆ దూరం త్వరలోనే మరి కాస్త పెరిగింది.

నే నా వూరు వచ్చిన ఆరు మాసాలకు చంద్రానికి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ వచ్చాయి.

"మీ వాళ్ళ పలుకుబడి తగ్గిందా?" అనడిగాను చంద్రాన్ని.

"లేదు. అదుపు లేకుండా అవినీతి కొనసాగుతున్న మరో కార్యాలయానికి నన్నే కావాలనే బదిలీ చేశారు. అక్కడ నా వంటి వాడి అవసరం ఎంతైనా ఉన్నదట" అన్నాడు చంద్రం గర్వంగా.

ఏదో సాకు చెప్పి ఇక్కడి అధికారులు చంద్రాన్ని

దండెంమీద ఆరవేసిన తరుణీవస్త్ర వల్కలాన్ని
గుండెల మీద వేసుకుంటున్నాడు యువకుడు
పిటపిటలాడుతూ వెళిపోతున్న పిల్లల్ని
కిటికీ సందులోనుంచి కవిపెడుతున్నాడు యువకుడు

నెలవంకలాంటి వక్రవలాశ కునువాలు చూసి
చెలి పెదవులని భ్రమపడుతున్నాడు యువకుడు
బంగారు పువ్వుల గుల్ మొహర్ కొమ్మల్ని
కొంగులనుకుని అందుకుంటున్నాడు యువకుడు

లాగి విడిచిన బాణంలా వెళిపోతున్న
లావణ్యాన్ని వెంటాడుతున్నాడు యువకుడు
ఘన జఘనాల నడుమవడి నలిగిపోయిన
తన కన్నులను నులుముకుంటున్నాడు యువకుడు



# ఉగాది యువత

డాక్టర్ దాశరథి

యవ్వనావస్థలోని అవస్థలకు తనలో తానే
నవ్వుకుంటున్నాడు పిచ్చివాడు, యువకుడు
పంచబాణుని దాడిని తట్టుకోవడానికి
పంచాంగం అడ్డుపెట్టుకుంటున్నాడు యువకుడు

ఉగాదినాడైనా చెలి అనుగ్రహం లభిస్తుందేమోనని
ఉవ్విళ్ళూరుతూ తిరుగుతున్నాడు యువకుడు
రక్తాక్షి వచ్చినా చెలి చెలిమి లభించలేదని
రిక్తహస్తాలు చూచుకుంటున్నాడు యువకుడు

ఒంటరి వారిని వేధించే తుంట విలుకాని
తుంటరి తనానికి వేదన పడుతున్నాడు యువకుడు
మదనుణ్ణి వెంటేసుకు వచ్చిన వసంతుణ్ణి
ఎదిరించలేకపోతున్నాడు యువకుడు

వదుల్చుకున్నారని నాకు తోచింది. నేను వినడంకూడా ఇప్పుడు చంద్రం చేడుతున్న ఆఫీసులోని పై అధికారి తండశాసనుడని! అతడు చంద్రాన్ని వంచి తీరుతాడని ఇక్కడున్న వారందరూ అనుకుంటున్నారు. ఈ విషయం చాలా మందికి మానసికంగా సంతోషాన్ని కలిగించడం మరో విశేషం! ప్రజల కేదో అన్యాయం జరుగుతున్నదని కాక చంద్రంలో నా క్కాస్త పరిచయం ఏర్పడిన కారణంగా మనసుకు కాస్త బాధ కలిగింది.

చంద్రం వెళ్ళిపోయాక మా ఆఫీసులో శాంతి నెలకొన్నది. అప్పుడే నేను మా ఆఫీసులోని వారందరి గురించీ మరి కాస్త వివరంగా తెలుసుకున్నాను. అన్నింట్లోకీ నాకు ఆశ్చర్యం కలిగించిన విశేష మేమిటంటే — అందరూ ఇంచుమించు దైవభక్తులు. నేనైతే అనాలోచితంగా సంప్రదాయ ప్రకారం దైవాన్ని కొలుస్తున్నానేమో గానీ — మిగతావారు చాలామంది వేదాంతపరంగా దేవుడిని అర్థం చేసుకున్న వారు.

నాస్తికుడైన చంద్రం ప్రజల గురించీ, తన తోటివారి గురించీ ఆవేదన చెందాడు. దైవభక్తులైన వా రందరూ చంద్రానికి వ్యతిరేకులు.

ఎక్కడొచ్చిం దీ తేడా?

అప్పుడు నేను దైవభక్తి పరులందర్నీ జాగ్రత్తగా గమనించి ఒక జీవిత సత్యం తెలుసుకున్నాను.

నేను చూసిన భక్తులందరూ తమ స్వార్థం కోసం మాత్రమే దేవుణ్ణి నమ్ముతున్నారు. తమ కోరికలు తీర్చమని వారు దేవుడిని ప్రార్థిస్తారు. వారు దేవుడి నెంతగా నమ్ముతున్నారంటే — పాటి మానవుల గురించి తాము ఆలోచించ నవసరం లేదనీ, దేవుడే తప్పక వారి బాధ్యత తీసుకుంటాడనీ అనుకుంటారు. అందుకే దేవుణ్ణి నమ్మిన ఈ నాటి భక్తుడు తన గురించి తప్ప ఆలోచించడు. ఈ సత్యం గ్రహించాక నాకు దైవభక్తి అంటే భయం వేసింది. ఆ విషయమై చంద్రం చెప్పినది పూర్తిగా నిజమనిపించింది. నేను నాస్తికుడినికాక పోయినా కొన్ని కొన్ని పూర్వపు టలవాట్లకు స్వస్తి చెప్పాను.

ఇలా ఐదు సంవత్సరాలు గడిచేక ఒక రోజు హఠాత్తుగా మా ఇంటికి చంద్రం వచ్చాడు. ఒక్కడే వచ్చాడు.

"ఏమిటి విశేషం?" అన్నాను నేను ఆశ్చర్య పడుతూ.

"ఈ వూళ్లో స్థలం కొన్నాను. రిజిస్ట్రేషన్‌కు వచ్చాను" అన్నాడు చంద్రం.

"స్థలం కొన్నారా? ఎక్కడ?"

చంద్రం చెప్పాడు. వినగానే నేను ఆశ్చర్యపడుతూ "అక్కడ చాలా ధర ఎక్కువే?" అన్నాను.

"ధర ఎంతైతే నేమిటి? నేను డబ్బిచ్చి కొనలేదు" అన్నాడు చంద్రం. అతడు వివరిస్తూంటే నేను తెల్లబోయాను. చంద్రం అవినీతికి పాల్పడ్డాడా?

"ఇదేమిటి మీరు మీరు ...?" అన్నాను తెల్లబోయి.

"అలా ఆశ్చర్యపోకండి. ఈ వూర్నించి మారి




కాలచక్రంలో మరో ఆకు తిరిగి పైకి వచ్చింది
రక్తాక్షి పేరుతో భయంతో రక్తం
ఉడికిస్తున్నది
సామాన్యుల ఆశల చకోరాల కిది పున్నమ సంసిద్ధి
దీమాన్యుల కళాశయాల కిది కావ్య సంసిద్ధి
అయినప్పుడే ఈ ఉగాది ప్రగతి పునాది, కాక
పోతే మరో మహావ్యాధి
నగటు మనిషిలోని వెగటును తొలగించి
సమసమాజ దర్శనాన్ని కనుచూపు మేరలోనైన
చూపితే
ఈ రక్తాక్షి నర నారీ హృదయానందానికి
ప్రత్యక్ష సాక్షి
నిన్న ఒక కల, నేడు ఒక కల, రేపు వూహల అలగా
అతలాకుతలం అవుతున్న అట్టడుగు మనిషిని
మనిషిగా మార్చుకున్న మునిగిపోవు ముల్లై లేటు
కూడు గూడు నిలువ నీడ కోరినప్పుడు ఊడిబట్ట
అందిస్తే అవే చాలు మన పాలిటి అరచేతి
వైకుంఠాలు
అమాత్రం ఆదరాన్ని, అనురాగాన్ని ఈ రక్తాక్షి
యిస్తుంటే
నవజీవన గమనానికి నడుంకట్టి సాగాలని ఆకాంక్ష.

\- సుచంద్ర

పోయాక నాకు చాలా జీవిత సత్యాలు తెలిశాయి. అక్కడ ఆఫీసరు చాలా పవర్‌ఫుల్. తనకు ఎదురు తిరిగినవాణ్ణి అతఃపాతాళానికి అణగదొక్కడానికి అండదండ లాయన కున్నాయి. ఆయన అవినీతిని ఎదిరించడానికి నేను చేయవలసిన ప్రయత్నాలన్నీ చేసి పరాజయం పొందాను."

"మరి మీ ఆయన వారి అండదండలు ..."

చంద్రం నవ్వి "వాళ్ళేమన్నారో తెలుసా? ఈ జీవితం ఒక వైకుంఠపాళీ ఆటరా! అందులో అభ్యున్నతికి నిచ్చెనలూ, పతనానికి పాములూ ఉంటాయి. మా అండదండలతో మేము నీకు పాముల్ని కూడా నిచ్చెనలుగా మార్చగలం. అలా కుదరదంటావా న్యాయంగా ఆట ఆడు. పాములు మింగితే అనుభవించు' — అన్నారు. పాములు మింగే అనుభవాన్ని కొంత పొందాను నేను. అయినవాళ్ళు మన అవినీతిని సమర్థించడానికి తప్ప — మనం అవినీతిని ఎదిరించడానికి సహకరించరన్న సత్యం తెలిసేక— నేను పాముల్నే నిచ్చెనలుగా ఉపయోగించుకోవడం తెలుసుకున్నాను. ఇప్పు డీ స్థలం అలాగే సంపాదించాను. వచ్చే పోయాక మిమ్మల్నోసారి చూసిపోవా లనుకున్నా" అన్నాడు.

"సమయానికి ఇంట్లో శ్రీమతికూడా లేదు" అన్నాను బాధగా. నా భార్య, పిల్లలు పేరంటానికి వెళ్ళారు.

"అయితే ఇంటికి తాళంవేసి నాతో రాకూడదూ?" అన్నాడు చంద్రం.

"ఎక్కడికి?" అన్నాను.

"ఈ రాత్రి ఎనిమిది గంటలకే నా ట్రయిన్. వచ్చే ముందు పద్మనాభస్వామినీ, కేదారేశ్వరుణ్ణీ దర్శించుకుని రమ్మంది మా ఆవిడ. ఆలయాలకు మీరూ తోడుగా వస్తారేమోనని అడిగాను" అన్నాడు చంద్రం.

తెల్లబోయాను. చంద్రం నన్ను గుడికి రమ్మంటున్నాడు.

ఒకటి వైష్ణవాలయం. ఒకటి శివాలయం.

విష్ణువు పాముమీద పడుకుంటాడు. శివుడు పామును మాలగా ధరిస్తాడు. ఇద్దరికీ పాముతో సంబంధ ముంది.

అయిన వాళ్ళు పాముల్ని నిచ్చెనలుగా మార్చ గలమని చంద్రానికి చెప్పారు. అయిన వాళ్ళతో దేవుడిని కూడా చేర్చాడా చంద్రం?

లేక అతడిలో పతనం ప్రారంభ మయిందా?

"నేను రాను. ఇంటి వద్ద పని ఉంది. పోనీ శ్రీమతి వచ్చేదాకా మీరూ ఇక్కడే ఉండిపోకూడదూ?" అన్నాను.

"ఆలయాలకు వెళ్ళితీరాలి. మరి నాకు టైము లేదు. ఏమీ అనుకోవద్దు. మరోసారి మిమ్మల్ని కలుస్తాను" అని చంద్రం చరచరా వెళ్ళిపోయాడు.

★